# ‘బక్సార్’ విజయం.. అధికారం సుస్థిరం




## బ్రిటిష్ సామ్రాజ్య స్థాపన

- బెంగాల్ నవాబుగా పరిపాలించిన అలీవర్ధిఖాన్ 1756లో మరణించాడు. కొడుకులు లేనందు వల్ల మూడో కుమార్తె కొడుకైన మీర్జా మహ్మద్‌ను అలీవర్ధిఖాన్ మరణానికి ముందే తన వారసుడిగా ప్రకటించాడు. ఇతడే చరిత్ర పుటల్లో సిరాజ్-ఉద్-దౌలా అనే పేరుతో ప్రసిద్ధి కెక్కాడు.
- బెంగాల్ నవాబ్ పదవి చేపట్టేనాటికి సిరాజ్ 23 సంవత్సరాల యువకుడు. స్వేచ్ఛా పిపాసి. ఆంగ్లేయుల కార్యకలాపాలను అదుపు చేయాలనే కోరికతో అనేక చర్యలు తీసుకున్నాడు.
- సిరాజ్‌కు బద్ధశత్రువులైన అమీన్‌చంద్ అనే వర్తకునికి ఆంగ్లేయులు బెంగాల్‌లో ఆశ్రయం ఇచ్చారు. అదేవిధంగా సిరాజ్‌ను దెబ్బతీయడానికి ఢాకా రాణి గస్తీ బేగం సలహాదారుని కుమారుడు కృష్ణదాస్‌కు కలకత్తాలో ఆశ్రయం ఇచ్చారు.
- ఆంగ్లేయుల చర్యలు సిరాజ్-ఉద్-దౌలాకు తీవ్ర ఆగ్రహాన్ని కలిగించాయి. బెంగాల్‌లో ఆంగ్లేయుల స్థావరాలైన కాశింబజార్, కలకత్తా ఆక్రమించాడు. పుల్టా ప్రాంతంలో ఉన్న ఆంగ్లేయులు మినహా అన్నిచోట్ల సిరాజ్ సైన్యాలు విజయం సాధించాయి.
- కలకత్తా ముట్టడిలో బందీలుగా చిక్కిన 146 మంది బ్రిటిష్ వారిని (ఒక మహిళతో సహా) సిరాజ్-ఉద్-దౌలా విలియం కోటలోని ఒక చిన్న ఇరుకు గది (18X14X10 అడుగుల)లో బంధించాడని, ఊపిరాడక 123 మంది ఆంగ్లేయ బందీలు మరణించారని హల్‌వెల్ (ఈ ఘటనలో ప్రాణాలతో బయటపడిన వారిలో ఒకడు) అనే చరిత్రకారుడు రాశాడు. ఇది 1756, జూన్ 20న జరిగింది. దీన్ని చరిత్రలో చీకటి గది ఉదంతంగా (బ్లాక్ హౌస్ ట్రాజెడీ) లేదా కలకత్తా చీకటి గది ఉదంతంగా చెప్తారు.
- ఈ పరిస్థితుల్లో బెంగాల్ వ్యవహారాలను నిర్వహించడానికి పంపిన బ్రిటిష్ సేనానులు రాబర్ట్ క్లైవ్, అడ్మిరల్ వాట్సన్‌లు కాశిం బజార్, కలకత్తాను పునరాక్రమించుకుని సిరాజ్‌తో 1757, జనవరిలో అలీనగర్ సంధి చేసుకున్నారు. కానీ సిరాజ్‌ను అంతం చేయాలనే ఉద్దేశంతో సిరాజ్‌కు వ్యతిరేకంగా కూటమిని ఏర్పాటు చేశారు.

**సిరాజ్ వ్యతిరేక కూటమిలోని సభ్యులు**

- కలకత్తాలోని సిరాజ్ ప్రతినిధి - మాణిక్‌చంద్
- వర్తక ప్రముఖులు- అమీన్ చంద్, జగత్ సేథ్
- ప్రముఖ భూస్వాములు- రాయ్‌దుర్లబ్, ఖాదిమ్‌ఖాన్
- సిరాజ్-ఉద్-దౌలా సేనాని - మీర్జాఫర్ (మీర్ భక్షి)
- రాబర్ట్ క్లైవ్‌కు మీర్జాఫర్‌తో రహస్య ఒప్పందం కుదిర్చిన వర్తక ప్రముఖుడు అమీన్ చంద్. ఈ రహస్య ఒప్పందంలో సిరాజ్‌కు వ్యతిరేకంగా ఆంగ్లేయులకు అనుకూలంగా మీర్జాఫర్ పని చేస్తే సిరాజ్ తర్వాత బెంగాల్ నవాబీదారి ఇవ్వటానికి ఒప్పందం జరిగింది.
- బెంగాల్‌లో బ్రిటిష్ అధికార స్థాపనకు దారితీసిన ప్లాసీ యుద్ధం 1757, జూన్ 23న సిరాజ్, ఆంగ్లేయుల మధ్య జరిగింది. సిరాజ్ ఓడించబడి మరణించాడు. క్లైవ్ విజయం సాధించాడు. ఒప్పందం ప్రకారం మీర్జాఫర్ బెంగాల్ నవాబు అయ్యాడు.
- ప్లాసీ యుద్ధానంతరం బెంగాల్ నవాబు అయిన మీర్జాఫర్ ఆంగ్లేయులకు 24 పరగణాలు ఇవ్వడం జరిగింది. క్లైవ్‌కు కొంత మొత్తాన్ని చెల్లించారు. క్లైవ్‌ను 1758లో మొదటి బెంగాల్ గవర్నర్‌గా నియమించారు.
- ప్లాసీ యుద్ధంతో బెంగాల్‌లో బ్రిటిష్ సామ్రాజ్య స్థాపన జరిగినట్లు అయింది.
- క్లైవ్ తర్వాత బెంగాల్ గవర్నర్‌గా వాన్ సిట్టార్ (1760-65) నియమితుడయ్యాడు. ఈ బెంగాల్ నవాబు మీర్జాఫర్‌ను తొలగించి మీర్ ఖాసింను బెంగాల్ నవాబుగా నియమించాడు. అందుకు ప్రతిఫలంగా ఆంగ్లేయులకు మీర్ ఖాసిం బర్ద్వాన్, మిడ్నాపూర్, చిట్టగాంగ్ ప్రాంతాలను ఇచ్చాడు.
- వాన్ సిట్టార్ మళ్లీ మీర్ ఖాసింను తొలగించి మీర్జాఫర్‌ను బెంగాల్ నవాబుగా నియమించాడు. ఈ పరిస్థితుల్లో మీర్ ఖాసిం అయోధ్య నవాబు షుజా ఉద్దౌలా, మొఘల్ చక్రవర్తి రెండో షా ఆలంతో ఒక కూటమిని ఏర్పాటు చేసి ఆంగ్లేయులతో యుద్ధానికి సిద్ధమయ్యాడు.
- బెంగాల్, అయోధ్య, మొఘల్ మిత్ర సైన్యాలు 1764, అక్టోబర్ 24న బ్రిటిష్ సేనల మధ్య సర్ హెక్టర్ మన్రో నాయకత్వంలో బక్సార్ వద్ద యుద్ధం జరిగింది. మిత్ర సైన్యాలు ఓడిపోయాయి. బక్సార్ యుద్ధ విజయంతో బ్రిటిష్ అధికారం సుస్థిరమైంది. మీర్జాఫర్ బెంగాల్ నవాబుగా కొనసాగాడు.
- 1765 ఫిబ్రవరిలో మీర్ జాఫర్ మరణించగా బ్రిటిష్‌వారు అతని కుమారుడైన నాజిమ్ ఉద్దౌలాతో కొత్త ఒప్పందం కుదుర్చుకొని నవాబు సైన్యాన్ని రద్దు చేసి సైనిక అధికారాలన్నీ బ్రిటిష్ వారికి అప్పజెప్పాడు. బెంగాల్ ప్రభుత్వం పూర్తిగా బ్రిటిష్‌వారి ఆధీనంలోకి వచ్చింది.
- రాబర్ట్ క్లైవ్ 1765లో రెండోసారి బెంగాల్ గవర్నర్‌గా నియమితుడైన తర్వాత 2వ షా ఆలంతోనూ, షుజా ఉద్దౌలాతో 1765లో అలహాబాద్ సంధి చేసుకున్నారు. బెంగాల్, బీహార్, ఒడిశాలో రెవెన్యూ (దివానీ) అధికారం మొఘల్ చక్రవర్తి నుంచి పొందారు.

**అలహాబాద్ సంధి షరతులు**

- దివానీ అధికారం కంపెనీకి, నిజామత్ అధికారం బెంగాల్ నవాబుకు ఇచ్చారు.
- ఉత్తర సర్కారులపై ఆంగ్లేయ అధికారాన్ని మొఘల్ చక్రవర్తి గుర్తించాడు.
- అలహాబాద్ కారా జిల్లాలకు అయోధ్య నవాబు నుంచి తీసుకుని మొఘల్ చక్రవర్తికి ఇచ్చారు.
- బెంగాల్ నవాబుకు 50 లక్షల రూపాయల పెన్షన్ ఇచ్చారు.
- బెంగాల్‌లో ద్వంద్వ ప్రభుత్వం ఏర్పడింది. అంటే దివానీ పన్నులు వసూలు చేసుకొనే అధికారం.
- ఆంగ్లేయులకు, నిజామత్ పరిపాలనా బాధ్యతలు బెంగాల్ నవాబుకు ఇచ్చారు.
- తర్వాత ద్వంద్వ ప్రభుత్వ విధానాన్ని 1773 రెగ్యులేటింగ్ చట్టం ద్వారా బెంగాల్ గవర్నర్ జనరల్‌గా వచ్చిన వారన్‌హేస్టింగ్ రద్దు చేశాడు.

**కర్ణాటక యుద్ధాలు**

- భారతదేశ చరిత్రలో ఆంగ్లో-ఫ్రెంచి కంపెనీల మధ్య స్థానిక పాలకులతో కలిసి చేసిన మూడు కర్ణాటక యుద్ధాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. భారతదేశ దూర దక్షిణ ప్రాంతాన్ని కర్ణాటక అని వ్యవహరించేవారు.
- కర్ణాటక ఆర్కాట్ కేంద్రంగా ఉన్న బీజాపూర్, గోల్కొండ పరిసర ప్రాంతం.

**మొదటి కర్ణాటక యుద్ధం క్రీ.శ. 1744-1748**

- క్రీ.శ. 1744 నుంచి 1748 వరకు భారతదేశంలో ఇంగ్లిష్, ఫ్రెంచి కంపెనీ సైన్యాల మధ్య జరిగిన మొదటి కర్ణాటక యుద్ధానికి తక్షణ కారణం ఐరోపాలో ఆస్ట్రియా రాజైన చార్లెస్ అనంతరం ఆస్ట్రియా సింహాసనం విషయంలో తలెత్తిన వివాదం అని చెప్పాలి. దీన్నే ఐరోపాలో ఆస్ట్రియా వారసత్వ యుద్ధం అంటారు.
- 1740లో ఐరోపాలో ఆస్ట్రియా, ప్రష్యాల మధ్య ఆస్ట్రియా వారసత్వ యుద్ధం ఆరంభమైంది. ఆగర్భ శత్రురాజ్యాలైన ఇంగ్లండ్, ఫ్రాన్స్‌లు వరుసగా చెరో పక్షం వహించాయి. యుద్ధం ప్రతిధ్వనులు భారతదేశంలో వినిపించడంతో రెండు కంపెనీల మధ్య యుద్ధ వాతావరణం ఏర్పడింది.
- కర్ణాటక నవాబు అన్వరుద్దీన్ సాయంతో ఆస్ట్రియా వారసత్వ యుద్ధ ఫలితంగా ఫ్రెంచి వారు బ్రిటిష్ స్థావరమైన మద్రాసును ఆక్రమించుకున్నారు. అప్పటి ఫ్రెంచ్ గవర్నర్ డూప్లే.
- ఈ విషయంపై బ్రిటిష్‌వారు అన్వరుద్దీన్‌కు ఫిర్యాదు చేశారు. ఆగ్రహించిన అన్వరుద్దీన్ తన సేనలతో 1764లో ఫ్రెంచివారితో శాంథోమ్ యుద్ధంలో తలపడి పరాజితుడయ్యాడు. ఇది భారత, ఐరోపా సేనలు తొలిసారి ముఖాముఖి తలపడిన యుద్ధం..
- 1748లో ఆస్ట్రియా వారసత్వ యుద్ధం ముగిసింది. ఎక్స్-లా-షాపెల్ సంధితో ముగిసింది. అందులోని యథాతథస్థితి, పునరుద్ధరణ అనే అంశం ఆధారంగా మద్రాసు తిరిగి బ్రిటిష్ వారికి ఇవ్వబడింది. దీంతో మొదటి కర్ణాటక యుద్ధం ముగిసింది.

**రెండో కర్ణాటక యుద్ధం- 1749-1754**

- రెండో కర్ణాటక యుద్ధం మొదటి కర్ణాటక యుద్ధానికి కొనసాగింపు. ఈ యుద్ధానికి ప్రధాన కారణాలు రెండు. ఒకటి భారతదేశంలో ఆర్కాట్, హైదరాబాద్‌లో తలెత్తిన వారసత్వ తగాదాలు. రెండోది ఫ్రెంచి-ఆంగ్లో కంపెనీ అధికారుల మధ్య శత్రుత్వం.
- హైదరాబాద్, ఆర్కాట్ వారసత్వ తగాదాల్లో ఇరు కంపెనీల వారు వ్యతిరేక కూటముల్లో చేరారు. దీంతో తిరిగి యుద్ధం ప్రారంభమైంది.
- హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని పాలిస్తున్న దక్కన్ సుబేదార్ నిజాం ఉల్ ముల్క్ 1748లో మరణించడంతో హైదరాబాద్ సింహాసనం కోసం వారసత్వ యుద్ధం ప్రారంభమైంది. ఈ సింహాసనం కోసం నిజాం ఉల్ ముల్క్ కుమారుడు నాజర్‌జంగ్, మనవడు ముజఫర్ జంగ్ మధ్య యుద్ధం ప్రారంభమైంది.
- అదేవిధంగా కర్ణాటక నవాబు దోస్త్ అలీ మరణంతో అన్వరుద్దీన్‌కు చాందా సాహెబ్ ఆర్కాట్ సింహాసనం కోసం వారసత్వ యుద్ధం ప్రారంభమైంది.
- ఫ్రెంచి గవర్నర్ డూప్లే హైదరాబాద్‌లో ముజఫర్ జంగ్‌ను, కర్ణాటకలో చాందా సాహెబ్‌ను సమర్థించి ఒక మిత్రకూటమిగా ఏర్పడి, డి-అతుల్ నాయకత్వంలో క్రీ.శ. 1749లో ఆర్కాట్ సమీపంలో ఉన్న అంబూర్ వద్ద జరిగిన యుద్ధంలో ఆర్కాట్ నవాబు అన్వరుద్దీన్‌ను ఫ్రెంచి సేనలు ఓడించి వధించాయి. అన్వరుద్దీన్ కుమారుడు మహమ్మద్‌అలీ ఆర్కాట్ నుంచి తిరుచునాపల్లికి పారిపోయాడు.
- ఈ విజయంతో డూప్లే ముజఫర్ జంగ్‌ను దక్కన్ సుబేదారుగా, చాందాసాహెబ్‌ను కర్ణాటక నవాబుగా ప్రకటించారు.
- నాజర్ జంగ్ ‘లా-టీషే’ అనే ఫ్రెంచి సేనాని నేతృత్వంలో జరిగిన ఆకస్మిక దాడిలో చనిపోయాడు.
- ఇదే తరుణంలో ముజఫర్ జంగ్‌ను కడప, కర్నూలు నవాబులు రాయచోటి దగ్గర చంపేశారు. ఫ్రెంచివాడైన బుస్సీ ముజఫర్ సోదరుడు సలాబత్ జంగ్‌ను హైదరాబాద్ సుబేదారుగా ప్రకటించాడు.
- 1752లో ఆంగ్లేయులు చాందా సాహెబ్‌ను వధించి, మహమ్మద్ అలీని కర్ణాటక నవాబుగా ప్రకటించారు. దీని కోసం రాబర్ట్ క్లైవ్ చేసిన యుద్ధమే ఆర్కాట్ యుద్ధం. 1751-52లో క్లైవ్ విజయం సాధించి ఆర్కాట్ వీరుడిగా శ్లాఘించబడ్డాడు.

**యుద్ధ ఫలితాలు...**

- హైదరాబాద్ నవాబు సలాబత్ జంగ్ ఫ్రెంచి వారికి ఉత్తర సర్కారులైన గంజాం, విశాఖ పట్నం, గోదావరి, కృష్ణా జిల్లాలు ఇచ్చాడు. వీటిని నిలుపుకోవడం కోసం 1757లో బుస్సీ బొబ్బిలి యుద్ధం కూడా చేశాడు.
- ఆర్కాట్ నవాబుగా మహమ్మద్ అలీ ఆంగ్లేయుల సహకారంతో నియామకం.
- ఫ్రెంచి గవర్నర్ డూప్లే పదవీ విరమణ.

**మూడో కర్ణాటక యుద్ధం - 1756-1763**

- మూడో కర్ణాటక యుద్ధానికి కారణం ఐరోపాలో జరిగిన సప్తవర్ష సంగ్రామం. (ఏడు సంవత్సరాల యుద్ధం)
- డూప్లే తర్వాత ఫ్రెంచి గవర్నర్‌గా నియమితుడైన కౌంట్ డి లాలీ బ్రిటిష్ సేనాని సర్ ఐర్‌కూట్ చేతిలో చరిత్రాత్మకమైన వందవాసీ యుద్ధంలో 1760లో ఓడిపోయాడు. ఈ యుద్ధం వల్ల లాలీ ఆదేశాల ప్రకారం హైదరాబాద్ నుంచి బుస్సీ వచ్చేయడంతో ఉత్తర సర్కారులను కూడా పోగొట్టుకున్నాడు.
- ఇదే సమయంలో విజయనగర చక్రవర్తి ఆనంద గజపతి సహకారంతో కల్నల్ ఫోర్డ్ అయిన బ్రిటిష్ సేనాని సలాబత్ జంగ్‌ను ఆధీనంలోకి తీసుకొని ఉత్తర సర్కార్‌లను పొందాడు.
- ఐరోపాలో జరిగిన సప్తవర్ష సంగ్రామం పారిస్ సంధితో ముగిసింది. అందువల్ల అంతకు ముందు ఆంగ్లేయులు ఆక్రమించిన పాండిచ్చేరిని మళ్లీ ఫ్రెంచివారికి ఇచ్చారు. కానీ అప్పటికే ఫ్రెంచివారి ప్రాబల్యం పడిపోయింది.

**ఫ్రెంచివారి పరాజయానికి కారణాలు**

- ఫ్రెంచివారు రాజ్యస్థాపన మీద దృష్టి నిలిపి వర్తకాన్ని నిర్లక్ష్యం చేయడం
- ఫ్రెంచి సంస్థ ప్రభుత్వ సంస్థ కావడం, నిబంధనలు ఎక్కువగా ఉండటం
- కౌంట్ డి లాలీ రాజకీయ అవిజ్ఞత
- బ్రిటిష్ నౌకాబలంతో ఫ్రెంచి నౌకాబలం పోటీ పడలేకపోయింది. క్లైవ్ ఫోర్ట్, కూట్ లాంటి సమర్థవంతమైన సేనలు ఫ్రెంచి వారికి లేవు.

**జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్**

## కొటాక్ కన్యా స్కాలర్‌షిప్స్

**దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినుల ఉన్నత విద్య కోసం ఏటా ఇచ్చే “కొటాక్ కన్యా స్కాలర్‌షిప్స్” ప్రకటన విడుదలైంది.**

**స్కాలర్‌షిప్ సంఖ్య:** 500
**స్టయిఫండ్:** ఏడాదికి రూ.1.50,000/-

**స్కాలర్‌షిప్ వివరాలు**

- దేశవ్యాప్తంగా 24 రాష్ట్రాలలోని 122 ప్రముఖ విద్యాసంస్థల్లో (ఐఐటీ, ఎన్ఐటీ, ఎన్ఎల్‌యూ, ఎయిమ్స్, జిప్‌మర్, సీఎంసీ తదితర కాలేజీల్లో) చదువుతున్న విద్యార్థినులకు ఇస్తారు
- ఇంజినీరింగ్, ఎంబీబీఎస్, లా, ఆర్కిటెక్చర్, డిజైన్ తదతర కోర్సులు చేస్తున్న వారికి ఇస్తారు
- మొత్తం స్కాలర్‌షిప్స్‌లో 86 శాతం స్టెమ్ కోర్సులు, మిగిలిన 40 శాతం స్కాలర్‌షిప్స్‌ను జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 10 వేల లోపు ర్యాంక్ వచ్చిన వారికి కేటాయించారు.
- ఈ స్కాలర్‌షిప్‌ను కొటాక్ మహీంద్ర గ్రూప్, కొటాక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అందిస్తున్నాయి.

**ఎవరు అర్హులు ?**

- దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థినులు, ఇంటర్ లేదా తత్సమాన కోర్సుల్లో కనీసం 75 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి.
- దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం ఏడాదికి రూ. ఆరు లక్షలు మించరాదు
- 2023 సంవత్సరంలో ఇంజినీరింగ్, ఎంబీబీఎస్, లా తదితర ఏదైనా ఒక కోర్సులో ప్రవేశం పొంది ఉండాలి

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** సెప్టెంబర్ 30
**వెబ్‌సైట్:** https://kotac-education-foundation-new.netify.app

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఐటీబీపీఎఫ్‌లో...

**ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీఎఫ్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 200
- **పోస్టులు:** కానిస్టేబుల్ (పయనీర్)
- **విభాగాలు:** కార్పెంటర్, ప్లంబర్, మేసన్, ఎలక్ట్రీషియన్
- **అర్హతలు:** పదో తరగతితోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ ఉత్తీర్ణత. నిర్దిష్ట శారీరక ప్రమాణాలు తప్పనిసరి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 10
- **వెబ్‌సైట్:** https://recruitment.itbpolice.nic.in

### నిమ్స్‌లో...

**నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 101
- **పోస్టులు:** టెక్నీషియన్
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 24
- **వెబ్‌సైట్:** https://www.nims.edu.in

### సీఎంపీఎఫ్‌వోలో....

**కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్‌వో)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 136
- **పోస్టులు:** హిందీ ట్రాన్స్‌లేటర్, సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్
- **అర్హతలు:** పీజీ, డిగ్రీతోపాటు టైపింగ్ ఉండాలి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 6
- **వెబ్‌సైట్:** https://starrating.coal.gov.in/cmpfo

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- సివిల్స్ ప్రిలిమ్స్ పశ్నపత్రం విశ్లేషణ, పాలిటీ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# చిన గంజాం శాసనం ఎవరికి సంబంధించింది?

గ్రూప్స్ ప్రత్యేకం

**ఆధునిక భారతదేశ చరిత్ర**

**ఆగస్టు 7 తరువాయి**

**శాతవాహనులు**

**62. జతపరచండి.**
1. కాతంత్ర వ్యాకరణం — ఎ. సోమదేవుడు
2. కామసూత్ర — బి. హరిసేనుడు
3. కథాసరిత్సాగరం — సి. శర్వవర్మ
4. బృహత్కథా కోశం — డి. వాత్స్యాయనుడు

1) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

**63. వాత్స్యాయనుడి కామసూత్ర గ్రంథాన్ని తెలుగులోకి అనువదించినది ?**
1) సినారె
2) పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి
3) నోరి నరసింహ శాస్త్రి
4) తల్లావఝుల శివశంకర శాస్త్రి

**64. పైశాచీ ప్రాకృతంలో గుణాఢ్యుడు రాసిన బృహత్కథను సంస్కృతంలోకి అనువాదం చేసింది?**
1) దుర్వినుతుడు 2) శర్వవర్మ
3) బాణుడు 4) ఎవరూకాదు

**65. రాజధానిని ప్రతిష్ఠానపురం నుంచి ధాన్యకటకానికి మార్చింది ఎవరు?**
1) రెండో పులోమావి
2) 3వ పులోమావి
3) గౌతమీపుత్ర శాతకర్ణి
4) యజ్ఞశ్రీ శాతకర్ణి

**66. శాతవాహన చక్రవర్తుల్లో చివరివాడు?**
1) 2వ పులోమావి
2) 3వ పులోమావి
3) యజ్ఞశ్రీ శాతకర్ణి
4) శివశ్రీ శాతకర్ణి

**67. యజ్ఞశ్రీ శాతకర్ణి సమకాలికుడైన ప్రసిద్ధ బౌద్ధ మతాచార్యుడు?**
1) ఆచార్య నాగార్జునుడు
2) గౌతముడు
3) దేవదత్తుడు 4) బోధి ధర్మ

**68. యజ్ఞశ్రీ శాతకర్ణి ఆచార్య నాగార్జునుడి కోసం మహాచైత్య విహారాన్ని ఎక్కడ నిర్మించాడు?**
1) భాజా చైత్యం - లోనావాలా
2) కొంకడే విహారం - కొలాబా జిల్లా, మహారాష్ట్ర
3) కన్హేరి విహారం, మహారాష్ట్ర
4) నాగార్జున కొండ

**69. శాతవాహన రాజ్య పతనం గురించి వివరించే శాసనం ఏది?**
1) జునాగఢ్ శాసనం
2) మ్యాకదోని శాసనం
3) ధరణికోట శాసనం
4) భట్టిప్రోలు శాసనం

**70. శాతవాహన రాజుల్లో అందరికంటే ఎక్కువ కాలం 56 సంవత్సరాలు పాలించిన రాజు?**
1) మొదటి శాతకర్ణి
2) కుంతల శాతకర్ణి
3) రెండో శాతకర్ణి
4) మొదటి పులోమావి

**71. శాతవాహనుల శాసనాలకు సంబంధించి కింది అంశాలను జతపరచండి.**
1. ఏపీలో లభించిన మొదటి శాసనం — ఎ. భట్టిప్రోలు నిగమసభ శాసనం
2. శాతవాహన పట్టణ పాలన — బి. ధరణికోట శాసనం
3. శాతవాహనుల పరిపాలన — సి. నాసిక్ శాసనం
4. గౌతమీపుత్ర శాతకర్ణి — డి. జునాగఢ్ శాసనం

1) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

**72. కింది వాటిలో సరికాని వాక్యాలను గుర్తించండి.**
1) శాతవాహన సామ్రాజ్యాన్ని శ్రీముఖుడు స్థాపించాడు
2) శాతవాహన సామ్రాజ్యానికి ప్రతిష్ఠానపురం, అమరావతి రాజధానులుగా ఉన్నాయి
3) పేరుకు ముందు తల్లిపేరును తెలియజేసే మాతృ సంజ్ఞను ఉపయోగించిన మొదటి శాతవాహన రాజు గౌతమీ పుత్ర శాతకర్ణి
4) శాతవాహనులు మధ్య భారతదేశం, ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాలను పాలించారు

**73. కింది సామ్రాజ్యాల్లో ఎవరు అత్యధిక సంఖ్యలో సీసంతో తయారుచేసిన నాణేలను విడుదల చేశారు?**
1) చాళుక్యులు 2) పల్లవులు
3) శాతవాహనులు
4) పాండ్య రాజులు

**74. బ్రాహ్మణులకు భూదానాలు చేసిన మొదటి రాజ వంశం?**
1) శుంగ వంశం 2) మౌర్యులు
3) గుప్తులు 4) శాతవాహనులు

**75. చిన గంజాం శాసనం ఎవరికి సంబంధించింది?**
1) యజ్ఞశ్రీ శాతకర్ణి
2) శివశ్రీ శాతకర్ణి
3) మూడో పులోమావి
4) గౌతమీపుత్ర శాతకర్ణి

**76. శాతవాహనుల కాలంలో రాజుకు ఆంతరంగిక సలహాదారు, ప్రధానమంత్రిని ఏమని పిలిచేవారు?**
1) మహాతలవర
2) విశ్వాస అమాత్యుడు
3) రాజా అమాత్య
4) మహా అమాత్య

**77. శాతవాహనుల చతురంగ బలాల ప్రస్తావన ఏ శాసనంలో ఉంది?**
1) హాథీగుంఫా శాసనం
2) జునాగఢ్ శాసనం
3) ధరణికోట శాసనం
4) భట్టిప్రోలు శాసనం

**78. శాతవాహనుల పాలనావ్యవస్థకు సంబంధించి ఉద్యోగుల పేర్లను జతపరచండి.**
1. మహాతలవర — ఎ. పన్ను వసూలు అధికారి
2. ప్రతిహార — బి. ప్రధాన సేనాధిపతి
3. హిరణిక — సి. అంగరక్షకుడు
4. మహాతరక — డి. ద్వారపాలకుడు

1) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి



**79. కింది వాక్యాల్లో సరికాని వాక్యాలను పరిశీలించండి.**
1. గౌతమీపుత్ర శాతకర్ణి శాతవాహనులందరిలో గొప్ప రాజుగా పేరుపొందాడు.
2. హాలుడు రచించిన గాథాసప్తశతిలో 700 శృంగార ప్రేమ కవితలు అప్పటి గ్రామీణ సామాజిక పరిస్థితులు వివరించాయి.
3. హాలుడికి కవిరాజు, కవి వత్సలుడు అనే బిరుదులు ఉన్నాయి

1) 1 2) 2
3) 1, 2 4) 1, 2, 3

**80. శాతవాహనుల కాలంలో భూమి కొలత ఏ యూనిట్లలో కొలిచే వారు?**
1) వివర్తనలు
2) ఆవర్తనలు
3) భాండాలు 4) కుంటలు

**81. ఒక వివర్తనం ఎన్ని ఎకరాలకు సమానం?**
1) రెండు ఎకరాలకు
2) అర ఎకరానికి
3) ఒకటిన్నర ఎకరానికి
4) రెండున్నర ఎకరాలకు

**82. శాతవాహనుల కాలంలో రాజ్యానికి ప్రధాన ఆదాయం ?**
1) నీటి తీరువా 2) భూమి శిస్తు
3) ఇంటి పన్ను 4) వృత్తి పన్ను

**83. జతపరచండి.**
1. ఆస్థాన వైద్యుడు — ఎ. రజుక
2. న్యాయమూర్తి — బి. రాజవిజ
3. భూమి పత్రాలు రాసే వ్యక్తి — సి. మహాధార్మిక
4. విద్య, మత వివాదాల పరిష్కర్త — డి. పట్టకపాల

1) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

**84. పంటలు పండే పొలాలను ఏమని పిలిచేవారు?**
1) కర్షక క్షేత్రాలు 2) సీత క్షేత్రాలు
3) క్షేమ క్షేత్రాలు 4) హాలికలు

**85. శాతవాహనుల కాలంలో ప్రసిద్ధి చెందిన ప్రాంతాలకు సంబంధించి సరికాని జతను గుర్తించండి.**
1) సన్నని బట్టలకు - గూడూరు ప్రాంతం
2) పల్నాడు - వజ్రాల పరిశ్రమ
3) వినుకొండ - లోహ పరిశ్రమ
4) కోన సముద్రం - నేత చీరలు

**86. శాతవాహనుల కాలంలో పుదుచ్చేరికి దగ్గరలోని అరికిమేడును అంతర్జాతీయ రేవు పట్టణంగా పేర్కొన్న గ్రంథం ఏది?**
1) టాలమీ రాసిన ది గైడ్ టు జాగ్రఫీ
2) ప్లీనీ రాసిన నేచురల్ హిస్టరీ
3) ఒక అజ్ఞాత నావికుడు రాసిన పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ
4) రొమిల్లా థాపర్ రాసిన ఎర్లీ ఇండియా : ఫ్రం ఆరిజన్స్ టు ఎర్లీ ఏడీ 1300

**87. శాతవాహన కాలంలో తూర్పు తీరంలో ముఖ్యమైన ఓడరేవుగా ప్రసిద్ధి చెందింది?**
1) మైసోలియా (ప్రకాశం జిల్లా, మోటుపల్లి)
2) నక్కపల్లి ఓడరేవు
3) రామయ్యపట్నం 4) నర్సీపట్నం

**88. కింది వాక్యాల్లో సరైన వాటిని గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) - శాసనాల ప్రకారం శాతవాహనుల కాలంలో వృత్తులపరంగా 18 రకాల శ్రేణులు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ శ్రేణి సంఘాలే తర్వాత కాలంలో కులాలుగా ఏర్పడ్డాయి
కారణం (ఆర్) - శాతవాహనుల కాలంలో ఆయా వృత్తుల వారు శ్రేణులుగా ఏర్పడేవారు. అటువంటి శ్రేణికి అధ్యక్షుడిని శ్రేష్టి అనేవారు.
1) ప్రతిపాదన (ఎ) కారణం (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2) ప్రతిపాదన (ఎ) కారణం (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3) ప్రతిపాదన (ఎ) సరైనదే, (ఆర్) సరైన వివరణ కాదు
4) ప్రతిపాదన (ఎ) సరైనది కాదు, (ఆర్) సరైన వివరణ

**89. శాతవాహనుల కాలంలో సామాజిక పరిస్థితులకు సంబంధించి కింది వాక్యాల్లో సరికాని వాక్యాలను గుర్తించండి.**
1) సమాజంలో మాతృస్వామిక కుటుంబ వ్యవస్థ ఉండేది
2) బ్రాహ్మణులకు ఉన్నత స్థానం ఉండేది కాని, కుల వివక్ష లేదు
3) మహిళలకు పూర్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఉండేవి
4) మహిళలకు ఆస్తి హక్కు, మత స్వేచ్ఛ ఉండేవి

**90. శాతవాహనుల కాలంలో వైదిక, బౌద్ధ, జైన మతాలు విలసిల్లాయి. కానీ శాతవాహనుల అవలింబించిన మతం ?**
1) శైవ మతం 2) జైనం
3) బౌద్ధం 4) వైదిక మతం

**91. శాతవాహనుల కాలంలో ప్రసిద్ధ దిగంబర జైన మతాచార్యుడు ఎవరు?**
1) శీతల నాథుడు
2) కొండ కుందాచార్యుడు
3) మహాదేవ భిక్షువు
4) ఎవరూ కాదు

**92. కింది వాక్యాల్లో సరికానిది గుర్తించండి.**
1. శాతవాహన రాజులు వైదిక మతం అవలంబించినప్పటికీ వారి రాణులు మాత్రం జైనమతాన్ని ఆదరించారు
2. శాతవాహనుల కాలంలో ప్రముఖ బౌద్ధ మతాచార్యుడు ఆచార్య నాగార్జునుడు
3. నాగార్జునుడు రెండో బుద్ధునిగా ప్రసిద్ధి చెందాడు

1) 1 2) 2 3) 3 4) 2, 3

**93. నాగార్జునుడు సంస్కృతంలో ఎన్ని గ్రంథాలు రచించాడు ?**
1) 14 2) 24 3) 21 4) 18

**94. ఇండియన్ ఐన్‌స్టీన్ అని ఎవరిని అంటారు?**
1) ఆచార్య నాగార్జునుడు
2) గౌతమ బుద్ధుడు
3) మహాదేవ భిక్షువు
4) ఆర్య దేవుడు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 61.1 | 62.3 | 63.2 | 64.1 |
| 65.3 | 66.2 | 67.1 | 68.4 |
| 69.2 | 70.3 | 71.1 | 72.4 |
| 73.3 | 74.4 | 75.1 | 76.2 |
| 77.1 | 78.3 | 79.4 | 80.1 |
| 81.3 | 82.2 | 83.1 | 84.2 |
| 85.4 | 86.3 | 87.1 | 88.1 |
| 89.1 | 90.4 | 91.2 | 92.1 |
| 93.2 | 94.1 | | |

**కళ్యాణ్ గౌడ్**
**ఏకేఆర్ స్టడీ సర్కిల్,**
**వికారాబాద్**